TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 115 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.19.11.2025 పేజీలు : 8, వెలరూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "జల్ చంచాయ్ - జన్ భాగీధారీ" కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సౌత్ జోన్‌లో మొదటి స్థానం సాధించింది.




రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా,

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "జల్ చంచాయ్ – జన్ భాగీధారీ" కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సౌత్ జోన్‌లో మొదటి స్థానం సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. 2 కోట్ల నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించింది. ఈ సందర్భంగా కేంద్ర జనశక్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నిర్మల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు.

న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.
జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి.
అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అవార్డు అందుకుంటున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : మరోసారి జాతీయ వేదికపై నిర్మల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. నిర్మల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి–జన్ భాగీదారి అవార్డు లభించింది. మంగళవారం, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికయ్యింది అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్–జన్ బాగీదారి అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వీరందరికీ చెందుతుందని తెలిపారు అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఉన్నారు. నిర్మల్ జిల్లాకు జల సంచాయ్– జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు స్వీకరించిన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలు కోటీశ్వరులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ కొలువు తీరిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టింది. అందులో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపు ఒకటి కాగా రెండవది మహిళలకు మేలు చేసే మహాలక్ష్మి పథకం. మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళా సాధికారత దిశగా తొలి అడుగు వేసింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెంచడానికి అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా పలు పథకాలను అమలు చేస్తున్నది. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలను అందిస్తోంది.క్రమశిక్షణకు, నమ్మకానికి ప్రతీకలుగా నిలిచిన మహిళా సంఘాలకు ఒకపక్క రుణాలను అందిస్తూ వారి ఆర్థిక స్వావలంబన కోసం పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుతోపాటు మండల మహిళా సమాఖ్యల ఆదాయం పెంపు కోసం సెర్ప్ ద్వారా దేశంలోనే మొదటి సారిగా 600 బస్సులు కొనుగోలు చేసి టీజీఆర్టీసీ అద్దెకి ఇచ్చేలా పథకాన్ని రూపొందించింది. మహిళా సంఘాలు తీసుకునే రుణాలకు ప్రభుత్వం గ్యారెంటీని అంది స్తుంది.ఈ పథకం అమలుకు మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి.దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజా రవాణాలోస్వయం సహాయక సంఘాలు కీలకపాత్ర పోషించడంలో ముందడుగు పడింది. మొదటి దశలో సెర్ప్ ఐడెంటిఫై చేసిన 17 జిల్లాలలోని 151 మండల మహిళా సమాఖ్యలను ఒక్కొక్కటి చొప్పున 151 బస్సులు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించింది. రెండవ దశలో 449 బస్సులను కొనుగోలు చేస్తారు. ఒక్కొక్క బస్సుకు 36 లక్షల వ్యయం కాగా అందులో 6 లక్షలను మండల మహిళా సమాఖ్య తన సొంత నిధులను ఖర్చు చేస్తుంది. మిగతా 30 లక్షలను కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ గా అందించారు. ప్రతి బస్సుకు నెలకు రూ.69,648 అద్దెని చెల్లిస్తుంది. ఇందులో రూ.19,648 ఆపరేషన్ ఎక్స్‌పెండీచర్‌గా ఖర్చు చేసుకొంటున్నారు. మిగతా 50 వేలను రుణ వాయిదాగా చెల్లిస్తుంది. ఇప్పటివరక ఆర్టీసీ అయిదు వాయిదాలు విడుదల చేసింది. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభమైన ఈ పథకంతో మహిళా సంఘాలు లాభాలు గడిస్తున్నాయి. ఆర్టీసీ ఇప్పటివరకు 151 మహిళా సమాఖ్యలకు



రూ. 5 కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది.మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ఆర్టీసీకి మహిళా సంఘాలు బస్సులను అద్దెకిచ్చే పథకంతో గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు అందుబాటులోకి వచ్చాయి. గతంలో ప్రయివేటు వ్యక్తుల బస్సులను ఆర్టీసీ అద్దెకు తీసుకొని నిర్వహించేది. నేడు మహిళా సంఘాలు ఆర్టీసీకి అద్దె బస్సులను అందజేస్తున్నాయి. ఈ పథకం మహిళా సాధికారతకు, సామాజిక భద్రతకు అండగా నిలుస్తుంది. వారికి స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న వినూత్న పథకాలతో రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతున్నారు. వివిధ రంగాలలో రాణించి తమ ప్రతిభను చాటుకుం టున్నారు. ప్రభుత్వం అందించిన సహకారంతో ముందడుగు వేస్తున్నారు. ఈ మేరకు సీఎంవో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

సంతోషం

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యమే కాక ఆ బస్సులకు ఓనర్లను చేయడం చాలా సంతోషకరమైన విషయం. బస్సులపైన ఇందిరా మహిళా శక్తి మండల సమైక్య పేరు చూసినప్పుడల్లా అది మా బస్సు అనే భావం ఆ బస్సుకు మేము ఓనర్లం అనే భావం మాకు చాలా గౌరవంగా అనిపిస్తుంది. దీనికిగాను మా మంత్రి సీతక్కకు ముఖ్యమంత్రికి మా మండల సమైక్య మహిళలందరి తరఫున కతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.– పి. పద్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఏటూరునాగారం మండలం, ములుగు జిల్లా.

# మండలి మరమ్మతులను సీఎం తనిఖీ

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: శాసనమండలి మరమ్మత్తు పనులను మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పరిశీలించారు. శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలిసి పనులను తనిఖీ చేశారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి ప్రధాన సమావేశం హాల్‌ను కలియతిరిగారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను అసెంబ్లీ కార్యదర్శి నరసింహ్మాచారి ముఖ్యమంత్రికి వివరించారు. జూబ్లీహాల్‌లో ఉన్న మండలిని ఈ మరమ్మతులు పూర్తికాగానే తెలంగాణ అసెంబ్లీ ఆవరణలోకి రానుంది. దీనికోసం గత కొంతకాలంగా పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు చైర్మెన్, స్పీకర్ తనిఖీ చేశారు. వచ్చే శీతాకాల సమావేశాలు కొత్త హాల్‌లోనే నిర్వహించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. గత వర్షాకాల



సమావేశాల్లోనే మండలిని తరలించాలని సర్కారు భావించినప్పటికీ, మరమ్మత్తులు పనులు పూర్తికాకపోవడంతో అది కుదరలేదు. మధ్యాహ్నం సమయంలో వచ్చిన సీఎం, మరమ్మతులు జరుగుతున్న సమావేశం హాల్ ప్రధానంగా పరిశీలించారు. సీట్ల ఏర్పాటు, ప్రధాన ధ్వారం గ్రాండ్‌గా ఉండాలని సూచించారు. మీడియా గ్యాలరీ, విజిటర్ల గ్యాలరీ గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న క్యాబిన్లు ఉండరాదనీ, విశాలంగా ఉండాలని సూచించారు. మెయిన్ కౌన్సిల్ భవనంలో ఎక్కువ సేపు గడిపారు. అర్కిటెక్ట్‌తోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. సీఎం చేసిన సలహాలు, సూచనలతో మరోసారి మెయిన్ హాల్‌ను పనులను సమీక్షించి, మార్పులు చేయాలని అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. చైర్మెన్, స్పీకర్‌తో కలిసి అసెంబ్లీలో సీఎం భోజనం చేశారు. సీఎం వెంట ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, బియ్యాని మనోహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదు : కవిత

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీపై, తన రాజకీయ భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో తనకు ఇప్పుడు ఎలాంటి సంబంధం లేదని, కుట్రపూరితంగా తనను, తన కుటుంబాన్ని పార్టీకి దూరం చేశారని ఆరోపించారు. ప్రస్తుతానికి కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేశారని, ఆ పార్టీతో తన బంధం తెగిపోయిందని కవిత తేల్చిచెప్పారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరరావును పార్టీ వదులుకోవడమే బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమని విశ్లేషించారు. తుమ్మల లాంటి నేతను దూరం చేసుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పని అన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తనకు, జాగృతి కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కనీస గుర్తింపు కూడా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలో అధికార, ప్రతిపక్షాలు రెండూ తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యాయని కవిత విమర్శించారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో తామే బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని ప్రకటించారు. సామాజిక తెలంగాణ సాధనే తన ఆశయమని, అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని స్పష్టం చేశారు.



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కవిత విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేస్తున్నారని, బీసీల ద్రోహిగా మిగిలిపోతారని ఆరోపించారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని ఎద్దేవా చేశారు. సీతారామ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలపై బుధవారం హైదరాబాద్‌లో సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత ప్రకటించారు.

# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పోరాటం చేయాలి

మాదకద్రవ్యాల కు వ్యతిరేకంగా, ట్రాఫిక్ నియమ నిబంధనలపై, మహిళల రక్షణ అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.
మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ.
విద్యార్థినిలకు రక్షణగా 24 గంటలు అందుబాటులో పోలీసు అక్క
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలి.
స్థానిక ప్రైవేటు పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం.
నార్కో టెర్రరిజంకి వ్యతిరేకంగా పోరాడాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి– నషా ముక్త్ భారత్ లో భాగంగా భారతదేశ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. స్థానిక మావల మండలం లోని రెసోనన్స్ వరల్డ్ స్కూల్ నందు జిల్లా ఎస్పీ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మొదటగా పాఠశాల విద్యార్థులు జిల్లా ఎస్పీకి సాదరంగా ఆహ్వానం పలకడం జరిగింది. మొదటగా విద్యార్థులచే కలిసి అధికారులందరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ కు వ్యతిరేకంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా సంకల్పంలో కొనసాగుతున్న యజ్ఞంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి దిశగా వెళ్లాలంటే మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని, జీవితంలో ఎన్నడూ కూడా మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల స్థాయి నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా హెల్మెట్ ను ధరించేలా, సీట్ బెల్ట్ ధరించేలా, రాంగ్ రూట్ లో ప్రయాణం చేయకుండా ట్రిపుల్ రైడింగ్ చేయకుండా, ప్రోత్సహించాలని తెలిపారు. మహిళల రక్షణకై జిల్లా పోలీసు వ్యవస్థ షీ టీం బృందంతో 24 గంటలు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు, షీ టీం బృందం చే వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు నిర్భయంగా పోలీసు అక్కకు మీకు కళాశాల నందు పాఠశాల నందు సమాజంలో మరియు ఎక్కడైనా ఎలాంటి అన్యాయం జరిగిన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న ఈవిటీజింగ్, ర్యాగింగ్, లాంటివి జరిగిన నిర్భయంగా పోలీసు అక్కకు తెలియజేయాలని పోలీసులు తమ సమాచారం బయటకు రాకుండా అల్లరి చేష్టలు నిర్వహించే వారిపై చర్యలు చేపడుతుందని తెలిపారు. ముఖ్యంగా పెరుగుతున్న అభివృద్ధి చెందుతున్న సమాజంలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందున సోషల్ మీడియాలో ఎలాంటి ఇబ్బందులకు గురైన వెంటనే పోలీసు అక్కకు తెలియజేయాలని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి సంప్రదించాలంటే డయల్ 100 లేదా షీ టీం బృందం సంప్రదించాలంటే 8712659953 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలపైకి నార్కో టెర్రరిజం లాంటి వాటిని ఉసిగొలుపుతున్న సందర్భంలో మీరు డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని డ్రగ్స్ ని పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం లాంటివి చేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ క్లబ్ ల ప్రారంభం.

జిల్లా లో 30% రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం
జిల్లా వ్యాప్తంగా 450 రోడ్ సేఫ్టీ క్లబ్ ల ఏర్పాటు
ప్రజలు స్వచ్ఛందంగా ప్రమాదాలను అరికట్టడానికి కృషి చేయాలి.
జాతీయ రహదారిపై ఉన్న దాబా, పెట్రోల్ బంక్, రిపేర్ షాప్ ల ప్రజలచే రోడ్ సేఫ్టీ క్లబ్ లు ఏర్పాటు.
రహదారి వెంట ఉన్న ప్రతి గ్రామంలో 5 గురు సభ్యులతో రోడ్ సేఫ్టీ క్లబ్ .
ప్రమాదాల నివారణ, ప్రమాద స్థలాల గుర్తింపు క్లబ్ సభ్యుల ప్రధాన కర్తవ్యం.
సభ్యులకు రోడ్డు నియమ నిబంధనలు, ప్రమాదం జరిగిన వెంటనే చేయవలసిన తక్షణ చర్యలపై అవగాహన, శిక్షణ
100 ప్రథమ చికిత్స కిట్లను క్లబ్ సభ్యులకు అందజేత.
ప్రమాదాల సంఖ్య తగ్గించడానికి, ప్రమాదం జరిగిన వెంటనే చేయవలసిన చర్యలను తీసుకోవడం రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యుల కర్తవ్యం
స్వయంగా సి పి ఆర్ చేసి సభ్యులకు తక్షణ కర్తవ్యం పై అవగాహన.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా 30% ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా రోడ్ సేఫ్టీ క్లబ్ అనే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఈరోజు గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రారంభించడం జరిగింది. జిల్లావ్యాప్తంగా ప్రమాదాలను అరికట్టి ప్రాణన నష్టాన్ని తగ్గించడమే జిల్లా పోలీసుల లక్ష్యంగా నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారుల వెంట ఉన్న గ్రామాల ప్రజలు, రహదారుల వెంట ఉన్న దాబా యజమానులు, పనివారు, పెట్రోల్ బంక్ వారు మరియు వాహన మరియు టైర్ల రిపేరు ప్రజలు, టీ స్టాల్ వ్యక్తులు, రోడ్ సేఫ్టీ క్లబ్ లో సభ్యులుగా కొనసాగుతారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 450 గ్రామాల లో ప్రతి గ్రామం నుండి చురుకుగా పనిచేసే యువకులు వ్యక్తులు ఐదుగురు చొప్పున రోడ్ సేఫ్టీ క్లబ్ లో సభ్యులుగా ఉన్నారు. వీరి ముఖ్య కర్తవ్యం గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహన నియమ నిబంధనలు పాటించేలా రోడ్డు నిబంధనలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. గ్రామాలలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాన్ని గుర్తించి, ప్రమాదాల నివారణకు చేయవలసిన చర్యలు స్పీడ్ బ్రేకర్లు, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను తీసివేయడం, సూచిక బోర్డులను ఏర్పాటు లాంటి వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడం వారి కర్తవ్యం. గ్రామాలలో ప్రజలకు ఆదర్శంగా ఉంటూ రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ వాటి ప్రాధాన్యతపై రోడ్డు ప్రమాదాలు జరిగే ఆవశ్యకతపై అవగాహనలు కల్పిస్తూ ప్రజలను చైతన్య పరచడం వీరి ప్రధాన కర్తవ్యం. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రాణాలను రక్షించే కర్తవ్యం లో వీరు ప్రధాన పాత్ర పోషించనున్నారు. ప్రమాదం జరిగిన స్థలంలో చేయవలసిన చర్యలపై క్షతగాత్రునికి హృదయ స్పందన ఊపిరి లేని సందర్భంలో సిపిఆర్ చేసి బ్రతికించే శిక్షణను ఈరోజు అందించడం జరిగిందని వీరు నిజ జీవితంలో ప్రాణాలను రక్షించే కర్తవ్యం చేయవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా డాక్టర్ల బృందం చే ఏర్పాటు చేసిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సిపిఆర్ విధానాన్ని చేసి ఆదర్శంగా నిలిచారు. దేశంలో రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించే వ్యక్తులు అధికంగా ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారించి ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు జిల్లా పోలీసులు చేస్తున్న వినూత్న ఆలోచనకు ప్రజలందరూ సహృదయంతో సహకరించాలని ఉత్సాహంగా పాల్గొంటూ రోడ్డు సేఫ్టీ క్లబ్ లను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ రోడ్ సేఫ్టీ క్లబ్ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కరీంనగర్ రేణే హాస్పిటల్, మంచిర్యాల మెడి లైఫ్ హాస్పిటల్, సిఐలు బండారి రాజు, కర్ర స్వామి, డి గురు స్వామి, ఎం ప్రసాద్, జి శ్రావణ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్ఐలు, ముఖ్యంగా రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులు, ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఠల్ రుక్కుమ్ బాయిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి......







విట్టల్ రుకుంబాయ్ టెంపుల్ లో దైవ దర్శనం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా కుబీర్ నవంబర్ 18 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రం లోని రెండవ పండరి పురం గ పిలువబడే శ్రీ విఠలేశ్వర మందిరం లో తల్ సప్త ముగింపు కార్యక్రమం మరియు మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి మాట్లాడుతూ విట్టల్ రుకుంబాయ్ టెంపుల్ ను సందర్శించడం చాలా ఆనందంగా ఉందని దైవదర్శనాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ గోనెలు కళ్యాణ్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్,మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ హైమద్, ఏఎంసీ డైరెక్టర్ లు దత్తు రామ్ పటేల్, అరుణ్,ఆలయ అధ్యక్షులు పెంటజీ, ఉప అధ్యక్షులు సూది రాజన్న,మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిమ్మన్ అరవింద్, యాదవ సంఘం అధ్యక్షులు దత్త త్రి,మండల నాయకులు దిగంబార్ పటిల్,నాగలింగం, దత్తు గౌడ్, నర్సారెడ్డి,మల్లారెడ్డి,దేవేందర్,గంగయ్య,మిలింద్, కంటేష్, సాయినాథ్ మరియు ఏఎంసీ డైరెక్టర్ లు, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం ను కలిసిన ఎమ్మెల్యే

సౌత్ సెంట్రల్ రైల్వే జి. ఎం. శ్రీ వాస్తవ్ ను హైదరాబాద్ లో మంగళవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కలిశారు.



సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం ను కలిసిన ఎమ్మెల్యే రామారావు పటేల్



అమృత్ తెలంగాణ నవంబర్ 18 నయగావ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం, అన్ని రైళ్ల ను బాసరలో స్టాప్ ఉండే విధంగా చూడాలని కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరకు దేశం నలుమూలల నుండి భక్తులు వస్తారని వ్యవస్థను మరింత మెరుగుపరచాలని కోరారు. బాసర రైల్వే స్టేషన్లో ఆగాల్సిన రైళ్లు, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఆయన వెంట సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ.




మెట్ పల్లి నవంబర్ అమృత్ తెలంగాణ 18: ప్రియమైన మిత్రులారా యువత ఏ దేశానికైనా శక్తి మరియు యువత శక్తి సమాజం దేశ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అందువల్ల గరిష్ట సంఖ్యలో యువత మాదకద్రవ్య రహిత భారత దేశ ప్రచారంలో చేరడం చాలా ముఖ్యం దేశము యొక్క ఈ సవాలు ను స్వీకరిస్తూ మనం నాషా ముక్త్ భారత అభియాన్ కింద ఐక్యమై, సమాజం,కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదకద్రవ్యా రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాము ఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలి కాబట్టి మనమందరం కలిసి మన మెట్పల్లి మాదక ద్రవ్య రహితంగా మార్చడానికి దృఢమైన నిర్ణయం తీసుకుందాం నా దేశాన్ని మాదక ద్రవ్యాల రహితంగా మార్చడానికి నాశక్తి మేరకు నేను ప్రతిదీ చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి,ఉద్యోగులు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రమ దోపిడికి గురవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు




ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: మధ్యాహ్న భోజన కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు పోరాటాల కాలమని, ఎర్రజెండా నాయకత్వంలో జరిగే పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలోని కామ్రేడ్ రంజన్ నిరులా నగర్ లో జరుగుతున్న తెలంగాణ మధ్యాహ్న భజన పథకం కార్మికుల యూనియన్ నాలుగో మహాసభలు రెండో రోజుకు చేరాయి. ముందుగా సీనియర్ వర్కర్ వెంకట నర్సమ్మ జెండావిష్కరణ చేశారు. అమరవీరుల స్థూపానికి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలగుడు భాస్కర్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ.. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు. ఆ పోరాటాలకు 4వ రాష్ట్ర మహాసభ దిశా నిర్దేశం చేయనుందని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాము చేస్తున్న ఆందోళన సందర్భంగా ప్రతిపక్షాల్లో ఉన్న రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం కూడా అధికారంలోకి వచ్చిన అమలుకు నోచుకోవడం లేదన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాలు ఒకటేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ కోత విధించిందన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. కనీస వేతన రూ.26వేల వేతనం ఇవ్వాల్సి ఉన్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని విమర్శించారు. హామీలు ఫుల్.. అమలు నీల్ అన్నట్టుగా ప్రభుత్వాల వైఖరి కనిపిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో, అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన హామీలు సైతం అమలకు నోచుకోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెరగడం లేదని విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నిలివేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ పథకానికి నిధులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలు మారాలని డిమాండ్ చేశారు. ఈ స్కీంను రక్షించుకునేందుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలన్న నిర్ణయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛంద సంస్థలకు ఇస్తే పోరాటాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో అక్షయపాత్రని అడ్డుకున్న ఏకైక సంఘం సీఐటీయూ మాత్రమేనని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను అమలులో భాగంగానే మధ్యాహ్నం భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించిందన్నారు.

రైల్వే, గనులు, ఖనిజాలు, ఎయిర్ పోర్ట్, ఎల్ఐసిల వంటి సమస్యలను ప్రైవేటుపరం చేసిందని, ఇప్పుడు పేదలకు కుటుంబాలకు చెందిన పిల్లలకు కడుపు నింపుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సైతం కాజేయాలని చూస్తుందన్నారు. అందుకే పని గంటల విధానాన్ని పెంచుకునేందుకు కేంద్రం ప్రభుత్వ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరణ తెలిపాయన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాలకు పోరాటాల ద్వారానే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా ఈ రాష్ట్ర మహాసభలు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ, రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు రుద్ర కుమార్, జిల్లా కోశాదికారి కవిత, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లేశ తదితరులు ఉన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ పై అనుచిత వాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## ఇంటెలిజెన్స్ డి. జి.కి విన్నవించిన హిందూ టైగర్ బోస్లే మోహన్ రావు పటేల్



ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్రావు పటేల్

నిర్మల్ జిల్లా బాసర నవంబర్ 18 అమృత్ తెలంగాణ బాసరలో చత్రపతి శివాజీ మహారాజ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని హిందూ టైగర్ బోస్లే మోహన్ రావు పటేల్ కోరారులి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠినంగా ఉండాలన్నారు. దేశం కోసం, ధర్మరక్షణ కోసం పనిచేసిన మహానీయులను కించపరచడం సరికాదన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు .. రాను రాను హిందువులకు రక్షణ రక్షణ లేకుండా పోతుంది అని మండిపడ్డారు హిందువుల పైన ఎక్కడ చూసినా రోజు రోజు ఆందోళనలు పెరుగుతున్నాయి కానీ తగ్గట్లేదు అన్నారు కఠిన శిక్ష పడేటట్టు చూడాలని పోలీస్ డిపార్ట్మెంట్ కి రిక్వెస్ట్ చేస్తున్నా అని తెలియజేశారు.హిందు వాహిని కార్యకర్తలకు ఎప్పుడు కూడా అండగా ఉంటానన్నారు

# మా జీతాలు త్వరగా చెల్లించేలా చొరవ చంపండి

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతిపత్రం.




జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 18: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆఫీస్ మెయింటెనెన్స్ సిబ్బంది మండల కంప్యూటర్ సెంటర్ లో పనిచేస్తున్న MCC ఆఫీస్ మెయింటెనెన్స్, SSG అన్ని మండల కార్యాలయాలలో విధులు నిర్వహిస్తూ వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నాము మాకు SSGలో వేయకుండా జిల్లా సమాఖ్య లో నుంచే కంప్యూటర్ సెంటర్ లో పనిచేస్తున్న ఆఫీస్ మెయింటెనెన్స్ SSGల కోరిక మేరకు జిల్లా సమాఖ్య లు ఇచ్చే విదంగా వెసులు బాటు కల్పించాగలరని MCC మండల ప్రతి నెల జీతాలు చెలించటట్టు ఏర్పాట్లు చేయగలరని కోరారు 6 నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలని కోరారు సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వేతనాలు చెల్లింపు జరిగేలా కృషి చేస్తానని తెలిపారు

# జగిత్యాల రూరల్ ఎస్ఐ గా ఉమాసాగర్.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన ఉమాసాగర్.



జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 18: జగిత్యాల రూరల్ ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమా సాగర్, జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నూతన ఎస్ఐ ఉమా సాగర్ కు శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐ గా ఉమా సాగర్ తన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనుల భూమి పూజ ఎమ్మెల్యే సంజయ్ కుమార్



బీర్పూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 18: బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద 13 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, నారపాక రమేష్, మహిపాల్ రెడ్డి, అశోక్, సల్ల లక్ష్మన్, బీర్పూర్ ఆలయ ఛైర్మెన్ శ్రీనివాస్, ముక్క వెంకటేష్ యాదవ్, ఎంపీడీవో బీమేష్, ఎమ్మార్వో సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ పనుల ద్వారా స్థానిక మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి.

# సీఎం సహాయనిధి,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.



సారంగాపూర్ అమృత్ తెలంగాణ నవంబర్ 18: మండల కేంద్రంలోని రైతు వేదికలో, జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ మంగళవారం నాడు 16 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద రూ. 4,69,000, మరియు 23 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం కింద రూ. 23 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఎమ్మార్వో వహీద్, పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి, అర్ఐ వెంకటేశ్, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ ఐటిడిఎ ఇంచార్జి పీఓ

## యువరాజ్ మర్మట్ ని మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



ఉట్నూర్ ఇంచార్జ్ పిఓ ను సన్మానిస్తున్న ఆడే గజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : బోథ్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను పీఓ దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యంగా బోథ్ మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ను అందుబాటులో ఉండే విధంగా, రఘునాథ్ పూర్ లోని పాఠశాలలో ఉపాధ్యాయుడి నియమించాలని కోరారు ఉట్నూర్ ఐటిడిఎ ఇంచార్జి పీఓ యువరాజ్ మర్మట్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా బోథ్ మండలంలోని రఘునాథ్ పూర్ గ్రామ ప్రభుత్వ పాఠాలశాలలో ఉ పాధ్యాయులను నియమించాలని మరియు బోథ్ మండలం కేంద్రంలో ఐటిడిఏ నుండి 108 అంబులెన్స్ ను అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు అదే విధంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో వాటర్ హీటర్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరడం జరిగింది ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు

# మోడీ పాలనలో వ్యవస్థలన్నీ బలహీనం




ఇబ్రహీంపట్నం : అమృత్ తెలంగాణ: మోడీ పాలనలో వ్యవస్థలన్నింటిని బలహీన పర్చారని సీపీఐ(ఎం) మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దివాలా కోరు విధానాల కారణంగా నిరుద్యోగం పెరిగిందన్నారు. నిరుద్యోగాన్ని రూపుమాపణలు విఫలం చెందాయని విమర్శించారు. 2026 జనవరి 18,19,20 తేదీల్లో ఇబ్రహీంపట్నంలో జరగనున్న డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఆహ్వాన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. విద్యా, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. స్వప్రయోజనాల కోసమే ఇతర సంఘాలు పని చేస్తున్నాయన్నారు.

# “డిజిటల్ అరెస్ట్ అంటే ఎవరు నమ్మొద్దు - నిర్మల్ పోలీసుల హెచ్చరిక

## “డిజిటల్ అరెస్ట్ కి చట్టంలో చోటు లేదు

## సైబర్ మోసగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

## డిజిటల్ అరెస్ట్ అని ఎవరైనా మిమ్మల్ని బెదిరిస్తున్నారా? అయితే జాగ్రత్త!



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి డిజిటల్ అరెస్ట్ అనేది మన భారతీయ చట్టాలలో లేదు. ఇటీవలి కాలంలో చాలా మంది సైబర్ మోసగాళ్లు పోలీసు/ఇతర అధికారుల పేర్లు చెప్పి భయపెట్టి డబ్బులు వసూలు చేసే ఘటనలు పెరుగుతున్నాయి.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు తెలియజేస్తూ...

చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే వ్యవస్థ లేదు.వీడియో కాల్, వాట్సప్, లేదా ఫోన్ ద్వారా ఎవరైనా “మీరు కేసులో ఉన్నారు”, “మీరు అరెస్టులో ఉన్నారు” అని బెదిరిస్తే ప్రజలు అస్సలు నమ్మవద్దు.ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత, బ్యాంక్, ఓ.టి.పి, యు.పి.ఐ, ఆధార్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు. ఎవరైనా డబ్బులు అడిగినా వెంటనే కాల్‌ను కట్ చేయండి.ఇటువంటి మోసాల నుండి రక్షణ కోసం, వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయండి లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయండి అని జిల్లా ఎస్పీ తెలియ జేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉద్యోగ జాతర



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి




సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆరోగ్య శాఖలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు, మరిన్నినోటిఫికేషన్లు, మరిన్ని రిక్రూట్మెంట్లు తీసుకురావడంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం విజయం సాధిస్తోందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ – 2 పోస్టులకు నియామకాలకై చర్యలు చేపట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదిలాబాద్ రిమ్స్ ఎదుట వారి చిత్రపటాలకు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్%-%2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల కోసం ఇప్పటివరకు ఎన్నడూ రాని భారీ నోటిఫికేషన్ విడుదలైందన్నారు. త్వరలోనే నియామక ప్రక్రియ కూడా పూర్తవుతుందన్నారు. యువతకు ఉద్యోగాల రూపంలో న్యాయం చేయడం కోసం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మరిన్ని నోటిఫికేషన్లు త్వరలో రానున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, టౌన్ వైస్ ప్రెసిడెంట్




అదిలాబాద్ జిల్లా రిమ్స్ ఎదుట దృశ్యం

రంజిత్, వెంకన్న మామిడి, సురేందర్ , నర్సారెడ్డి శైలజ, తిలక్, ఐశ్వర్య, ప్రమోద్, ప్రవీణ్,సువర్ణ, సౌజన్య, గీత,అయ్యూబ్ ఖాన్, దేవిదాస్, సుభాష్ ,సచిన్, రామకృష్ణ, అలీం, ప్రవిణ్ ,సమ్ము, అఫ్సర్ ఖాన్, వెంకటేష్, ఫహీమ్ , ల్యాబ్ టెక్నీషియన్ లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ జాదవ్ గణేష్ (కాకా) నీ పరామర్శించిన BRS పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : నేరడిగొండ మండల మాజీ ఎంపీపీ జాదవ్ గణేష్(కాకా)బ్యాక్ పెన్‌తో నిర్మల్ నిర్వో హాస్పిటల్ చికిత్సకోసంఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అదిలాబాద్ BRS పార్టీ అధ్యక్షులు జోగు రామన్న గార్లు హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థి అడిగి తెలుసుకున్నారూ అనంతరం ప్రపంచ ట్రాయత్లాన్ పోటీలలో విజేతగా గా నిలిచి ఐరన్ మ్యాన్ అవార్డు అందుకున్న నిర్మల్ నిర్వో వైద్యులుB.L.నరసింహ రెడ్డి గారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు అదిలాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు జోగు రామన్న వీరితో పాటు మాజీ జడ్పీ ఛైర్మన్ రాంకిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీతుల శ్రీనివాస్, అడ్వాకేట్ ప్రేమ శ్రీకాంత్ఉన్నారు..!!

# కుభీర్ లో సోయా కొనుగోళ్లు కేంద్రాన్ని తాత్కాలికంగా నిలిపివేత

కుభీర్ : మండల కేంద్రమైన కుభీర్ తో పాటు పల్సి లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోళ్లు కేంద్రాన్ని ఇక్కడి అధికారులు తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగింది. ఇప్పటి వరకు కుభీర్, పల్సి మార్కెట్ యార్డ్ లో కొనుగోళ్లు చేసిన సోయాలు లారీలు రాకపోవడంతో ఇక్కడి గోదాం లో తుఖం చేసిన సోయలు అధికంగా కావడంతో కొనుగోళ్లు కేంద్రాన్ని తాత్కాలికంగా నిలిపి వేస్తున్నాళ్లు అధికారులు ప్రకటించారు. దింతో మండలంలో ఉన్న రైతులు పల్సి, కుభీర్ గోదాం లో ఉన్న సోయా బస్తాలు పూర్తి ఐన తరవాత మార్కెట్ కు తీసుకురవాలని అధికారులు రైతులకు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేసుకోవడంలో మహిళా సంఘాల సభ్యుల పాత్ర చాలా కీలకమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహిళా సంఘాల సభ్యులతో... అదేవిధంగా మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం డబ్బులు లేకుంటే మహిళ సంఘాల నుండి కొంత డబ్బులు అందించే బాధ్యత మహిళా సంఘాల సభ్యులపై ఉందని అన్నారు. బైట ఉద్యోగాలు లేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని, అందుచేతనే ఉద్యోగం వచ్చిన మీరు విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరుపేదలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎలాంటి రాజకీయాలు లేకుండా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం తాను ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లను ఎన్నోసార్లు కలిసి సమస్యలను విన్నవించడం జరిగిందని వివరించారు...

# ముగిసిన విటలేశ్వర్ తాళా సప్తమి వేడుకలు..



కుభీర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుభీర్ విటళేశ్వర్ ఆలయంలో గత వారం రోజుల నుంచి కొనసాగుతున్న తాళ సప్తమి వేడుకలు మంగళవారం ఉదయం ప్రమోద్ మహారాజ్ గ్రామస్తులు, ఆలయ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాకడ హారతి నిర్వహించి గ్రామంలోని ప్రధాన విధుల గుండా విఠల్ రుక్మిణి దేవత మూర్థులకు రథ యాత్ర నిర్వహించి, ముంగింపు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు యాదవ్, మున్నూరు కాపు కులస్తులు ఆర్యా వైయిష్యులు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమం చెప్టడం జరిగింది. కుభీర్ లో రెండవ పండరి పురం గ పిలువబడే శ్రీ విఠళేశ్వర దేవత మూర్తులను దర్శించుకునేందుకు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి రావడం జరిగింది. దింతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. చుట్టూ ప్రక్కల ప్రజలు జాతర కార్యక్రమంలో పలు అట వస్తులు తిలకించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోనె కళ్యాణ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పెంటజీ మండల అధ్యక్షులు ఏశాల దత్తత్రి, బొయిడి విఠల్ వద్నామ్ నగేష్ బైంసా ఆత్మ కమిటీ చెర్మన్ సిద్ధం వివేకానంద మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహన్,మాజీ సర్పంచ్ విజయ్, మాజీ మాజీ చైర్మన్ సంతోష్, వైస్ చైర్మన్ షేక్ హైమద్, మార్కెట్ డైరెక్టర్ లు దత్తు రామ్ పటిల్, అరుణ్,, ఉప అధ్యక్షులు సూది రాజన్న,ఆయా సంఘాల సంఘం అధ్యక్షులు చిమ్మన్ అరవింద్ పుప్పల పీరాజీ, దత్త త్రి,మండల నాయకులు దిగంబార్ పటిల్,నాగలింగం,వ్యాపార వేత్తలు సంతోష్, ఆనంద్ సాయినాథ్ రమేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# రైతులపై ముసలి కన్నీరు కాస్తున్న బీఆర్ఎస్ కేటీఆర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పాయల్ కౌంటర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడు రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడు అధికారం పోయాక రైతుల పక్షాన పోరాడుతామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, మాజీ మంత్రి జోగు రామన్న బిజెపి ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. దీనికోసం వేల కోట్ల నిధులను వెచ్చించి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత 12 ఏళ్లుగా సిసిఐ కొనసాగిస్తున్న నిబంధనలే ఇప్పుడు కొనసాగుతున్నాయని, అందులో ఎలాంటి మార్పు లేదన్నారు. కేవలం రాజకీయం కోసం బిఆర్ఎస్ సీసీఐ కొత్త నిబంధనలను తీసుకువచ్చిందని అసత్య ప్రచారం చేస్తూ, రైతులను పక్కతో పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలనే రైతుల ముసుగులో మాట్లాడించి కేంద్ర ప్రభుత్వంపై, సిసిఐ సంస్థ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు రైతులపై ఎంతగా ప్రేమ ఉంటే కేంద్రం తీసుకువచ్చిన ఫసల్ బీమా యోజన పథకాన్ని గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. గతంలో ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన టెక్స్టైల్ పార్కు ఇతర జిల్లాకు మళ్లీ పోతుంటే గతంలో మాట్లాడని అప్పటి మంత్రి జోగు రామన్న ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారని. ఈ మీడియ సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు కిసాన్. మూర్చ అధ్యక్షులు దయాకర్. లాలా మున్నా సంతోష్. క్రాంతి. దినేష్ మాటోరియా కృష్ణ యాదవ్. శ్రీనివాస్ .భీమ్సేన్ రెడ్డి. మోహన అగర్వాల్. శ్రీనివాస్ యాదవ్. కేశవ్. రాజన్న తదితరులు పాల్గొన్నారు



మీడియా సమస్యలను మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

# రైతులకు అండగా బీఆర్ఎస్..ఆదిలాబాద్‌లో కేటీఆర్ పర్యటన

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతులు అధైర్య పడకూడదని, రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎల్లావేలలా అండగా ఉంటారని అన్నదాతలకు ధైర్యం చెప్పారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు పడుతున్న అష్టకష్టాలను ఎలుగెత్తి చాటాలని నిశ్చయించింది. ఇందులో భాగంగా కేటీఆర్ ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించారు. బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బాల్క సుమన్, దివాకర్ రావు, కోనేరు కోనప్ప తదితరులు పాల్గొన్నారు.




# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటొ వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా


బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com